***సంచిక 16***

DeKalb కౌంటీ స్కూల్ డిస్ట్రిక్ట్ కుటుంబానికి శుభాకాంక్షలు,

ఈ వారం మీకు ఫలవంతంగా ఉంటుందని నేను ఆశిస్తున్నాను. COVID-19 మా కమ్యూనిటీ జీవితాలపై ప్రభావం చూపుతూనే ఉన్నప్పటికీ, మా స్కాలర్స్ మరియు సిబ్బంది ఆరోగ్యం మరియు భద్రతపై మా నిబద్ధత చాలా ముఖ్యమైనది.

నేను గత కొన్ని వారాలుగా చెబుతున్నట్లుగా, మా పునః ప్రారంభ ప్రణాళిక మారదు మరియు స్థిరంగా ఉంది. పాఠశాలల పునః ప్రవేశానికి మా డేటా-ఆధారిత విధానం పాఠశాలలను తిరిగి తెరవడానికి మరియు మూసివేయడానికి కూడా అనుమతించింది, తద్వారా ఈ మహమ్మారి సమయంలో మా కమ్యూనిటీని మరింత అనూహ్యతకు గురి చేస్తుంది. ఈ అనిశ్చిత సమయాల్లో మన స్కాలర్స్ ముఖాముఖి బోధనకు సురక్షితంగా మనం తిరిగి వచ్చే వరకు నేర్చుకోవడంపై దృష్టి పెట్టడం చాలా క్లిష్టమైనది. మా విద్యార్థులు విద్యావిషయక విజయాలపై దృష్టి సారించినప్పటికీ, అత్యవసర సంసిద్ధత, రవాణా, భద్రతా ప్రోటోకాల్‌లు మరియు మరెన్నో విషయాలతో సహా పాఠశాలలను తిరిగి ప్రారంభించడానికి మా డిస్ట్రిక్ట్ నాయకులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. దయచేసి అప్ డేట్ ల కోసం మా పునః ప్రారంభ వెబ్‌సైట్‌ను సందర్శించడం కొనసాగించండి https://www.dekalbschoolsga.org/school-reopening/ వద్ద.

**జార్జియా ప్రజారోగ్య శాఖ విభాగం (Georgia Department of Public Health, GDPH) లెక్కల ప్రకారం, రెండు వారాల వ్యవధిలో 100,000 మంది నివాసితులకు 100 కేసుల "గణనీయమైన వ్యాప్తి" బెంచ్ మార్క్ కంటే కమ్యూనిటీ స్ప్రెడ్ స్థాయిలు పెరుగుతూనే ఉన్నాయి. నేటి వరకు, DeKalb కౌంటీ కోసం జార్జియా ప్రజారోగ్య శాఖ విభాగం (GDPH) నివేదించిన ఈ సంఖ్య 198.** DeKalb కౌంటీలో స్ప్రెడ్ స్థాయిలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి, దయచేసి సందర్శించడం కొనసాగించండి: https://dph.georgia.gov/covid-19-daily-status-report. ఈ సంఖ్యల పెరుగుదల చాలా ఆందోళన కలిగిస్తుంది మరియు వ్యాధి నియంత్రణ మరియు నివారణ కోసం కేంద్రం (Center for Disease Control and Prevention, CDC)) ప్రకారం కొన్ని ముఖ్యమైన విషయాలపై మా కుటుంబాలు మరియు సిబ్బంది స్పష్టంగా ఉన్నారని నిర్ధారించుకోవాలనుకుంటున్నాము.

కరోనా వైరస్ వ్యాధి 2019 గురించి వాస్తవాలు తెలుసుకోండి

- వ్యాధులు వారి జాతి లేదా జాతితో సంబంధం లేకుండా ఎవరినైనా అనారోగ్యానికి గురి చేస్తాయి.
    - COVID-19 గురించి భయం మరియు ఆందోళన ప్రజలకు వైరస్ వ్యాప్తి చెందే ప్రమాదం లేకపోయినప్పటికీ ఇతరులను నివారించడానికి లేదా తిరస్కరించడానికి కారణమవుతాయి.

- చాలా మందికి, COVID-19 కి కారణమయ్యే వైరస్ నుండి తీవ్రంగా అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం తక్కువగా ఉంటుందని భావిస్తారు.
    - కొంతమందికి COVID-19 నుండి మరింత తీవ్రమైన సమస్యలకు ఎక్కువ ప్రమాదం ఉందిమరియు తమను తాము రక్షించుకోవడానికి చర్యలు తీసుకోవాలి.
    - గృహ నిర్బంధం లేదా ఒంటరిగా జీవించడం పూర్తి చేసిన వారి ద్వారా ఇతర వ్యక్తులకు సంక్రమించే ప్రమాదం ఉండదు.
- మిమ్మల్ని మరియు ఇతరులను ఆరోగ్యంగా ఉంచడంలో మీకు సహాయపడే కొన్ని సాధారణ విషయాలు ఉన్నాయి.
    - మీ చేతులను కనీసం 20 సెకన్ల పాటు సబ్బు మరియు నీటితో కడగాలి, ముఖ్యంగా మీ ముక్కు చీదడం, దగ్గు లేదా తుమ్ము తరువాత; బాత్రూంకి వెళ్లడం; మరియు ఆహారం తినడానికి లేదా సిద్ధం చేయడానికి ముందు.
    - కడుక్కోని చేతులతో మీ కళ్ళు, ముక్కు మరియు నోటిని తాకడం మానుకోండి.
    - మీరు అనారోగ్యంతో ఉన్నప్పుడు ఇంట్లో ఉండండి.
    - మీ దగ్గు లేదా తుమ్మును టిష్యూతో కవర్ చేయండి, తరువాత టిష్యూని చెత్తలో పారవేయండి.

మనము ఈ మహమ్మారితో జీవితాన్ని కొనసాగిస్తున్నపుడు దయచేసి ఈ వాస్తవాలను గుర్తుపెట్టుకోవాలి.

**జీవితంలో ఒక రోజు (ఎ డే ఇన్ ది లైఫ్)**

పాఠశాలల పునః ప్రారంభానికి మేము సన్నద్ధమవుతున్నప్పుడు, మా సీనియర్ క్యాబినెట్ సభ్యులు మరియు బోర్డు సభ్యులు కొందరు "ఎ డే ఇన్ ది లైఫ్" పర్యటన సందర్భంగా పాఠశాలకు తిరిగి వచ్చే ప్రణాళికను గమనించడానికి గత వారం మూడు డి సి ఎస్ డి(DCSD) పాఠశాలలను సందర్శించే అవకాశం వచ్చింది. ఈ పర్యటన క్యాబినెట్ సభ్యులకు పాఠశాల ప్రోటోకాల్స్ / అభ్యాసాలు, తరగతి గది అమరికలోని విద్యార్థులు, విద్యార్థుల పరివర్తనాలు, భోజనం మరియు తొలగింపులను పరిశీలించడానికి అవకాశం కలిగించింది. ఈ పర్యటనను సాధ్యం చేసినందుకు Canby Lane ప్రాథమిక పాఠశాల, Chapel Hill మధ్యతరగతి పాఠశాల మరియు Tucker ఉన్నత పాఠశాల సిబ్బందికి ధన్యవాదాలు.

**బ్లాక్ లైవ్స్ మేటర్ వీక్ ఆఫ్ యాక్షన్ 2020**

నవంబర్ 9-13 వారం డిస్ట్రిక్ట్ లోని “Dekalb పాఠశాలల వీక్ ఆఫ్ యాక్షన్ 2020 లో బ్లాక్ లైవ్స్ మేటర్” అవుతుంది. వారం పొడువునా జరిగే కార్యక్రమంలో రోజువారీ బ్లాక్ లైవ్స్ మేటర్ పాఠశాల ఆధారిత బోధనా కార్యకలాపాలు ఉన్నాయి, వీటిలో చారిత్రాత్మకంగా బ్లాక్ కాలేజీలు మరియు విశ్వవిద్యాలయాల హెచ్‌బిసియులు( Historically Black Colleges and Universities, HBCUs) యొక్క సోషల్ మీడియా వేడుక, DeKalb కౌంటీలో బ్లాక్ యాజమాన్యంలోని వ్యాపారాల వేడుక, "మై బ్రదర్స్ కీపర్" ప్రారంభత్సోవం, " మై బ్లాక్ ఈజ్ బ్యూటిఫుల్ యూనిటీ డే, ”మరియు విద్యార్థుల నేతృత్వంలోని ప్యానెల్ చర్చ.

"DeKalb పాఠశాలల వీక్ ఆఫ్ యాక్షన్ 2020 లో బ్లాక్ లైవ్స్ మేటర్" యొక్క లక్ష్యం, అన్ని వయసుల ప్రజలు జాతి న్యాయం యొక్క సమస్యలతో కలిసి మెలిసి ఉండేందుకు పాఠశాల కమ్యూనిటీలలో విమర్శనాత్మక ప్రతిబింబం మరియు నిజాయితీ సంభాషణ యొక్క నిరంతర ఉద్యమానికి నాంది పలకడం.

DCSD ఒక విభిన్న పాఠశాల డిస్ట్రిక్ట్, మరియు మేము ఆ అందమైన వైవిధ్యాన్ని అన్ని విధాల జరుపుకుంటాము. DeKalb పాఠశాలల వీక్ ఆఫ్ యాక్షన్ 2020 లో బ్లాక్ లైవ్స్ మేటర్ మా కమ్యూనిటీలలో జాతి మరియు సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా మాట్లాడేటప్పుడు మా కమ్యూనిటీలలోని మా విద్యార్థుల కోసం సానుకూల చిత్రాలను గుర్తించడానికి మా స్కాలర్స్ మరియు సిబ్బందికి అవకాశం ఇస్తుంది.

**కమ్యూనిటి కలయిక**

రోటరీ క్లబ్ ఆఫ్ Stone Mountain కు అతిథి వక్తగా నన్ను గౌరవించారు. ఈ సంవత్సరం వారు ప్రపంచంలో మొట్టమొదటి హైబ్రిడ్ రోటరీ క్లబ్ అయ్యారు. హైబ్రిడ్ అంటే ఏమిటి? సరళమైనది: వారు ప్రతి వారం సమావేశానికి వ్యక్తిగతంగా హాజరు కావడం లేదా ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొనడం వంటి ఎంపికలను సభ్యులకు అందిస్తారు.

నిన్న రాత్రి మా ప్రాంత టౌన్ హాల్స్ మరియు మా పేరెంట్ టౌన్ హాల్ లకు హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. మా ప్రాంతాలు మరియు డిస్ట్రిక్ట్ కు నాయకత్వం వహించే గొప్ప బృందం మాకు ఉంది మరియు మీ కృషిని నేను అభినందిస్తున్నాను.  మేము అన్ని సూచనలను ఆచరించడాన్ని కొనసాగిస్తాము మరియు మీరు గత రాత్రి టౌన్ హాల్ ని మిస్ అయ్యినట్లయితే, దయచేసి ఇక్కడ క్లిక్ చేయండి https://youtu.be/0mC36NaRKVQ.

అద్భుత వారాంతం మరియు మా డిస్ట్రిక్ట్ ను బలమైన గ్రామంగా ఉంచడానికి మీరు చేసిన సహాయానికి ధన్యవాదాలు.

మీ #1 చీర్ లీడర్,

Cheryl Watson-Harris